# BSNL EMPLOYEES UNION

BSNLEU

(Registered under Indian Trade Union Act 1926, Regn. No. 4896, New Delhi)

ANDHRA PRADESH CIRCLE

No. 74-29/1-5, Lalbahadur Sastry Road, Ayyappanagar, Vijayawada - 520 007

Circle President : K. PRABHAKARA RAO ✆ 94913 91244 | Circle Secretary : P. ASOKA BABU ✆ 94407 50111 | Circle Treasurer : N.S. SAIBABU ✆ 94930 56462


తేదీ: 26.10.2017

## ఆర్‌టిపి (రిజర్వ్ ట్రైన్డ్ పూల్) సర్వీసు రెగ్యులరైజేషన్ ఎర్నాకులం క్యాట్ తీర్పు

**ఆర్టిపి సర్వీసును అందరికీ రెగ్యులరైజ్ చేయించేందుకు అవసరమయిన అన్ని ప్రయత్నాలను బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ చేస్తుంది.**

కేరళ సర్కిల్‌లో తిరువల్ల డివిజన్‌లో ట్రైనింగ్ అనంతరం 1983/84లో పదిమందిని ఆర్‌టిపిగా నియమించారు. ఆ పది మందిలో నలుగురు, డిపార్ట్‌మెంటు 1987లో ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం వేకెన్సీలు వున్న ఇతర జిల్లాలకు ఆప్షన్ ఇచ్చారు. మిగతా ఆరుగురు తిరువల్లలోనే వున్నారు. ఆ తరువాత తేలిన విషయం ఏమిటంటే తిరువల్ల డివిజన్‌లో 1-11-1983 నుండి పది వేకెన్సీలు క్రియేట్ చేయటానికి ఎడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ ఇస్తూ 20-5-1983 నే డైరెక్టర్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ త్రివేండ్రం ఆర్డర్లు ఇచ్చారు. కానీ తాము తదుపరి ఆదేశం ఇచ్చేవరకూ ఈ వేకెన్సీలు భర్తీ చేయవద్దని ఆదేశించారు. ఆ తరువాత తిరువల్ల డివిజన్‌లోనే కొనసాగుతున్న ఆరుగురికి మాత్రమే ఈ వేకెన్సీలలో 1-11-1983 నుండి రెగ్యులర్ చేశారు. మిగతా నలుగురు వేరే డివిజన్స్‌లో వున్నారనే సాకుతో 1-11-1983 నుండి రెగ్యులర్ చేయలేదు. దీని పై ఈ నలుగురు ఎర్నాకులం క్యాట్ (CAT-సెంట్రల్ ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యూనల్)లో ఓ.ఏ.నం. 133/2009 ద్వారా కేసు వేశారు. ఈ నలుగురు డిపార్ట్‌మెంట్ సర్క్యులర్ ప్రకారం వేరే డివిజన్‌కు ఆప్షన్ ఇచ్చినప్పటికి, వారికి కూడా సరిపడినన్ని వేకెన్సీలు 1983 నుండి తిరువల్లలో వున్నాయి కాబట్టి వారిని కూడా 1983 నుండి రెగ్యులర్ చేయాలని CAT 9-10-2010న తీర్పు నిచ్చింది.

దీనికి వ్యతిరేకముగా బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు సుప్రీంకోర్టు దాకా వెళ్లింది. కానీ సుప్రీంకోర్టు కూడా అనుకూలముగా లేనందున తన పిటిషన్‌ను ఉపసంహరించుకుని ఎర్నాకులం హైకోర్టులో రివ్యూ పిటిషన్ వేయటానికి సుప్రీంకోర్టు అనుమతి పొందింది. కానీ ఈ రివ్యూ పిటిషన్‌ను కూడా ఎర్నాకులం హైకోర్టు 10-8-2017న కొట్టివేసింది. చివరికి మేనేజిమెంటు ఈ నలుగురిలో ముగ్గురికి 1-11-1983 నుండి, ఒకరికి 2-2-1984 నుండి రెగ్యులర్ చేస్తూ ఆర్డర్లు ఇచ్చింది.

ఈ తీర్పు సారాంశం ఆర్‌టిపి అందరినీ వారు ఆర్‌టిపిగా నియమించబడిన తేదీ నుండి రెగ్యులర్ చేయాలని కాదు. వేకెన్సీలున్నప్పటికి, అర్హత వున్నప్పటికి రెగ్యులరైజేషన్‌ను చేయాల్సిన తేదీ నుండి చేయకుండా మేనేజిమెంటు తప్పుడు కారణంతో నిరాకరించిన కేసులకు ఇది వర్తిస్తుంది. కాబట్టి వేకెన్సీలు వుండి, అర్హత వున్నప్పటికి పైన తెలియజేయబడిన విధముగా ఇతర డివిజన్లకు వెళ్లారనో, లేదా ఇతర సాకులతో రెగ్యులరైజేషన్ నిరాకరించబడిన వారికి ఈ తీర్పు వర్తిస్తుంది. అటువంటి వారు క్యాట్‌కు వెళ్ళి వేకెన్సీ/అర్హత ప్రకారం రెగ్యులరైజేషన్‌ను ప్రిపోన్ చేయించుకునే అవకాశం వున్నది.

ఆర్‌టిపి స్కీమును ఆనాటి పి & టి డిపార్ట్‌మెంటు 1980లో ప్రకటించింది. దీని ప్రకారం వేకెన్సీలు ఉన్న మేరకు రెగ్యులర్‌గా నియమించి, అదనముగా అందులో 50 శాతాన్ని పోస్టులు లేనప్పటికి ట్రయినింగ్ ఇచ్చి ఆర్టీపీగా నియమించాలి. (ఆ తరువాత ఈ రిజర్వుడ్ పూల్‌ను 15 శాతానికి తగ్గించారు). వేకెన్సీలు వచ్చినప్పుడు ఆ మేరకు ఆ వేకెన్సీలలో ఆర్టీపీగా నియమించబడిన వారిని రెగ్యులర్ చేయాలి. ఇది ఈ స్కీము సారాంశం. ఈ స్కీము 1986 వరకు అమలులో వున్నది. 1984 జనవరి 1 నుండి పోస్టుల క్రియేషన్ పై ప్రభుత్వము నిషేధం విధించింది. అయితే ఈ నిషేధం 1984కి ముందు క్రియేట్ అయి ఖాళీగా వున్న పోస్టులకు వర్తించదు. కాబట్టి 1984కి ముందు శాంక్షన్ అయి ఖాళీగా పోస్టులున్నప్పటికి ఆ పోస్టులలో రెగ్యులరైజేషన్‌కు అర్హత గల ఆర్టీపీ వున్నప్పటికి రెగ్యులర్ చేయకపోతే వారి రెగ్యులరైజేషన్‌ను ఆ మేరకు ప్రిపోన్ చేయాలని డిమాండ్ చేయవచ్చు.

కాబట్టి ఆర్‌టిపిగా చేసి రెగ్యులర్ అయినవారు తాము ఆర్‌టిపిగా నియమితులయ్యే నాటికి తమ జిల్లాలో తమని రెగ్యులర్ చేయటానికి పోస్టులు ఖాళీగా వున్నాయా లేక పోస్టులు ఖాళీగా వున్నప్పటికి రిక్రూట్‌మెంటు పై 1-1-1984 నుండి అమలులోకి వచ్చిన నిషేధం 1-1-1984కి ముందు శాంక్షన్ అయిన పోస్టులకి కూడా వర్తిస్తుందనే పొరపాటు అవగాహన వలన తమని ఆర్టీపీ అపాయింటు మెంటు ఇచ్చిన తేదీ నుండి రెగ్యులర్ చేయలేదా అనే విషయాన్ని పరిశీలించి సర్కిల్ యూనియన్‌కు తెలియజేయాలి. ఆర్‌టిపిలను రెగ్యులర్ చేసేందుకు తమ జిల్లాలో ఖాళీలు లేవని చెప్పి ఇతర జిల్లాలకు ఆప్షన్ ఇచ్చి రెగ్యులర్ అయినవారు కూడా తమ అసలు జిల్లాలో తాము ఆర్టీపీగా నియమితులయ్యేనాటికి తమని రెగ్యులర్ చేయటానికి వేకెన్సీలు వున్నాయా లేవా అనేది కూడా పరిశీలించాలి. కాబట్టి ఆర్టీపీ నుండి రెగ్యులర్ అయినవారు పైన తెలియజేయబడిన విధముగా తమ వివరాలను సర్కిల్ యూనియన్‌కు తెలియజేయాలి.

మరో విషయాన్ని మనం గమనించాలి. ఆర్‌టిపి పోస్టల్ అసిస్టెంట్ లేదా ఆర్‌టిపి సార్టింగ్ అసిస్టెంట్ సర్వీసును ప్రమోషన్లు మరియు పెన్షన్‌కు లెక్కించేందుకు రెగ్యులర్ సర్వీసుగా పరిగణించాలని ఎన్ఎఫ్‌పిఈ (నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్), 8-10-2013న ఢిల్లీ ప్రిన్సిపల్ CATలో కేసు వేసింది (3647/2013, తేదీ 8.10.2013). కానీ ఈ కేసులో తమ కౌంటర్‌ను దాఖలు చేయనందున పోస్టల్ డిపార్ట్‌మెంటు రూ. 2000/- ఫైన్ చెల్లించాలని ప్రిన్సిపల్ CAT ఆదేశించింది. ఫైనల్ హియరింగ్ 21-11-2017న వున్నది.

ఈ అన్ని విషయాలను దృష్టిలో వుంచుకుని మరియు 21-11-2017న ఢిల్లీ ప్రిన్సిపల్ క్యాట్ ఏమి చెపుతుందో చూసి మంచి లాయరును సంప్రదించి ఆర్‌టిపి సర్వీసు రెగ్యులరైజేషన్‌ను సాధించేందుకు సర్కిల్ యూనియన్ తగు చర్యను తీసుకుంటుంది. ఈలోగా సాధ్యమయినంత త్వరగా పైన అడిగిన సమాచారాన్ని ఆర్‌టిపిలుగా చేసినవారు, మరియు జిల్లా సెక్రెటరీలు సేకరించి సర్కిల్ యూనియన్‌కు తెలియజేయండి. ఆర్‌టిపి సర్వీసు రెగ్యులరైజేషన్ సాధించేందుకు అవసరమయిన అన్ని చర్యలను బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ తీసుకుంటుంది.

అభినందనలతో

P. Asokababu

**పి. అశోకబాబు**

సర్కిల్ కార్యదర్శి